"మధురమైన పిల్లలూ - తండ్రి ప్రతి విషయములోనూ కళ్యాణకారి, అందుకే ఏ డైరెక్షన్లు అయితే లభిస్తాయో, వాటిని పెడచెవిన పెట్టకుండా శ్రీమతముపై సదా నడుస్తూ ఉండండి"

ప్రశ్న:- నవ విధ భక్తి (తీవ్రమైన భక్తి) మరియు తీవ్రమైన చదువు, ఈ రెండింటి ద్వారా ఏ ప్రాప్తులైతే లభిస్తాయో, వాటిలో తేడా ఏమిటి?

జవాబు:- నవ విధ భక్తి (తీవ్రమైన భక్తి) ద్వారా కేవలం సాక్షాత్కారాలు జరుగుతాయి. శ్రీకృష్ణుని భక్తులకు శ్రీకృష్ణుని సాక్షాత్కారం జరుగుతుంది, రాసలీల మొదలైనవి చేస్తారు కానీ వారు వైకుంఠపురిలోకి లేక శ్రీకృష్ణపురిలోకి వెళ్ళరు. పిల్లలైన మీరు తీవ్రమైన చదువును చదువుతారు, దీని ద్వారా మీ మనోకామనలన్నీ పూర్తవుతాయి. ఈ చదువు ద్వారా మీరు వైకుంఠపురిలోకి వెళ్ళిపోతారు.

పాట:- ఈ రోజు కాకపోతే రేపు... (ఆజ్ నహీ తో కల్...)

ఓం శాంతి. ఇంటికి పదండి అని ఇలా ఎవరు అన్నారు? ఎవరి బిడ్డ అయినా అలిగి వెళ్ళిపోతే, మిత్ర-సంబంధీకులు మొదలైనవారు అతని వెనుక వెళ్తారు, ఎందుకు అలిగావు, ఇప్పుడిక ఇంటికి పద అని అంటారు. అలాగే అనంతమైన తండ్రి కూడా వచ్చి పిల్లలందరితో ఈ విధంగా అంటారు. వీరు తండ్రి కూడా, తాతగారు కూడా. వీరు దైహికమైనవారు కూడా, అలాగే ఆత్మికమైనవారు కూడా. వీరు అంటారు - ఓ పిల్లలూ, ఇప్పుడిక ఇంటికి పదండి, రాత్రి పూర్తయింది, ఇప్పుడు పగలు వస్తుంది. ఇవి జ్ఞానానికి సంబంధించిన విషయాలు. బ్రహ్మ యొక్క రాత్రి, బ్రహ్మ యొక్క పగలు - ఇవి ఎవరు అర్థం చేయించారు? తండ్రి కూర్చుని బ్రహ్మ మరియు బ్రహ్మకుమార-కుమారీలకు అర్థం చేయిస్తారు. అర్ధకల్పము రాత్రి అనగా పతిత రావణ రాజ్యం మరియు భ్రష్టాచారీ రాజ్యం, ఎందుకంటే అసురీ మతంపై నడుస్తారు. ఇప్పుడు మీరు శ్రీమతంపై నడుస్తున్నారు. శ్రీమతం కూడా గుప్తమైనది. తండ్రి స్వయంగా వస్తారని మనకు తెలుసు. వారి రూపం వేరు, రావణుని రూపం వేరు. అతడిని పంచ వికారాల రూపీ రావణుడు అని అంటారు. ఇప్పుడు రావణ రాజ్యం అంతమవుతుంది, తర్వాత ఈశ్వరీయ రాజ్యం ఉంటుంది. రామరాజ్యం అని అంటారు కదా. సీత యొక్క రాముడిని జపించరు. మాలలో రామ-రామ అని జపిస్తారు కదా, అక్కడ ఆ విధంగా పరమాత్మను తలచుకుంటారు. ఎవరైతే సర్వుల సద్గతిదాతనో, వారినే జపిస్తూ ఉంటారు. రామ అనగా భగవంతుడు. మాలను జపించేటప్పుడు ఎప్పుడూ వ్యక్తిని ఎవరినీ తలచుకోరు, వారి బుద్ధిలోకి ఇతరులెవ్వరూ రారు. ఇప్పుడు రాత్రి పూర్తయిందని తండ్రి అర్థం చేయిస్తారు. ఇది కర్మక్షేత్రము, రంగస్థలము, ఇక్కడ ఆత్మలమైన మనము శరీరాన్ని ధారణ చేసి పాత్రను అభినయిస్తాము. 84 జన్మల పాత్రను అభినయించాలి. అందులో మళ్ళీ వర్ణాలను కూడా చూపిస్తారు ఎందుకంటే 84 జన్మల లెక్క కూడా కావాలి కదా. ఏ ఏ జన్మలో, ఏ ఏ కులంలోకి, ఏ ఏ వర్ణములోకి వస్తారు, అందుకే విరాట రూపాన్ని కూడా చూపించారు. మొట్టమొదట బ్రాహ్మణులు ఉంటారు. కేవలం సత్యయుగ సూర్యవంశంలోనే 84 జన్మలు ఉండవు. బ్రాహ్మణ కులంలో కూడా 84 జన్మలు ఉండవు. 84 జన్మలు అనేవి భిన్న-భిన్న నామ, రూప, దేశ, కాలాలలో ఉంటాయి. సత్యయుగ సతోప్రధాన స్థితి నుండి కలియుగ తమోప్రధాన స్థితికి తప్పకుండా రావాల్సిందే. దాని సమయాన్ని కూడా సూచించడం జరిగింది. మనుష్యులు 84 జన్మలు ఎలా తీసుకుంటారు, ఇది కూడా అర్థం చేసుకోవాల్సిన విషయము. ఇది మనుష్యులు అర్థం చేసుకోలేరు, అందుకే తండ్రి అంటారు - మీకు మీ జన్మల గురించి తెలియదు, నేను తెలియజేస్తాను. డ్రామానుసారంగా అందరూ తప్పకుండా మర్చిపోవాల్సిందే అని తండ్రి భావిస్తారు.

ఇప్పుడు ఇది సంగమయుగము. కలియుగం ఇప్పుడు చిన్న బాలుడి దశలో ఉందని ప్రపంచం అంటుంది. దీనిని అజ్ఞానము, ఘోర అంధకారము అని అంటారు. ఏ విధంగా - డ్రామాలోని నటులకు, ఇప్పుడు నాటకం పూర్తయ్యేందుకు ఇంకా 10 నిమిషాలు ఉంది అని ముందే తెలుస్తుందో, అలాగే ఇది కూడా చైతన్యమైన డ్రామా. ఇది ఎప్పుడు పూర్తవుతుంది అనేది మనుష్యులకు తెలియదు. మనుష్యులైతే ఘోర అంధకారంలో ఉన్నారు. తండ్రి అంటారు, గురువులు-పండితులు, వేద-శాస్త్రాలు, జపతపాదుల ద్వారా నేను లభించను, ఇదంతా భక్తి మార్గపు సామాగ్రి. నేనైతే నా సమయానికి వస్తాను అనగా ఎప్పుడైతే రాత్రిని పగలుగా తయారుచేయవలసి ఉంటుందో మరియు అనేక ధర్మాలను వినాశనం చేసి ఏక ధర్మ స్థాపనను చేయవలసి ఉంటుందో అప్పుడు వస్తాను. ఎప్పుడైతే సృష్టిచక్రం పూర్తవుతుందో అప్పుడే నేను స్వర్గ స్థాపన చేస్తాను. ఆ తర్వాత వెంటనే రాజ్యం ప్రారంభమవుతుంది. మనము మళ్ళీ

రాజుల వద్ద జన్మ తీసుకుంటామని, ఆ తర్వాత మెల్లమెల్లగా కొత్త ప్రపంచం తయారవుతుందని మీకు తెలుసు. అంతా కొత్తగా తయారుచేయవలసి ఉంటుంది. బాబా అర్థం చేయించారు - ఆత్మలో చదువు యొక్క సంస్కారాలు మరియు కర్మ చేసే సంస్కారాలు ఉంటాయి. ఇప్పుడు పిల్లలైన మీరు ఆత్మాభిమానులుగా అవ్వాలి. మనుష్యులందరూ దేహాభిమానులుగా ఉన్నారు, ఎప్పుడైతే ఆత్మాభిమానులుగా అవుతారో అప్పుడే పరమాత్మను స్మృతి చేయగలుగుతారు. మొట్టమొదటి విషయం ఆత్మాభిమానిగా అవ్వడమే. మనం జీవాత్మలము అని అందరూ అంటారు కూడా. అలాగే ఆత్మ అవినాశీ అని, ఈ శరీరము వినాశీ అని కూడా అంటారు. ఆత్మ ఒక శరీరాన్ని వదిలి ఇంకొకటి తీసుకుంటుంది. ఈ విధంగా అంటారు కూడా కానీ దానిపై నడవరు. ఆత్మ నిరాకారీ లోకం నుండి వస్తుందని, అందులో అవినాశీ పాత్ర ఉందని ఇప్పుడు మీకు తెలుసు. ఈ విషయాలను తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. పునర్జన్మలు తీసుకుంటారు. డ్రామా అయితే యథావిధిగా రిపీట్ అవుతుంది. మళ్ళీ క్రైస్టు మొదలైనవారంతా రావలసి ఉంటుంది, తమ-తమ సమయాలలో వచ్చి ధర్మ స్థాపన చేస్తారు. ఇప్పుడు ఇది సంగమయుగ బ్రాహ్మణుల ధర్మం. వారు పూజారీ బ్రాహ్మణులు, మీరు పూజ్యులు. మీరు ఎప్పుడూ పూజలు చేయరు. మనుష్యులైతే పూజలు చేస్తారు. కావున తండ్రి అర్థం చేయిస్తారు - ఇది ఎంత పెద్ద చదువు, ఎంతగా ధారణ చేయవలసి ఉంటుంది. విస్తారంగా ధారణ చేయడంలో నంబరువారుగా ఉన్నారు. సారంలోనైతే - బాబా రచయిత మరియు ఇది వారి రచన అని అర్థం చేసుకుంటారు. అచ్ఛా, వీరు తండ్రి అనైతే అర్థం చేసుకున్నారు కదా. తండ్రిని భక్తులందరూ తలచుకుంటారు. భక్తులు కూడా ఉన్నారు, పిల్లలు కూడా ఉన్నారు. భక్తులు బాబా అని అంటూ పిలుస్తారు. ఒకవేళ భక్తులే భగవంతులైనట్లయితే మరి బాబా అని ఎవరిని పిలుస్తారు. ఇది కూడా అర్థం చేసుకోరు. తమను తాము భగవంతునిగా భావించి కూర్చుంటారు. బాబా అంటారు, డ్రామానుసారంగా ఎప్పుడైతే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందో, భారత్ ఎప్పుడైతే పూర్తి చివరి ఖాతాలోకి వెళ్ళిపోతుందో, అప్పుడు తండ్రి వస్తారు. భారత్ ఎప్పుడైతే పాతబడుతుందో అప్పుడే మళ్ళీ కొత్తగా అవుతుంది. కొత్త భారత్ ఉన్నప్పుడు ఇంకే ధర్మమూ ఉండేది కాదు. దానిని స్వర్గము అని అంటారు. ఇప్పుడు ఇది పాత భారత్, దీనిని నరకము అని అంటారు. అక్కడ పూజ్యులుగా ఉండేవారు, ఇప్పుడు పూజారులుగా ఉన్నారు. పూజ్యులు మరియు పూజారుల మధ్యన ఉన్న తేడానైతే తెలియజేసారు. ఆత్మ అయిన మనమే పూజ్యులము, మళ్ళీ ఆత్మ అయిన మనమే పూజారులము. మనమే జ్ఞానీ ఆత్మలము, మళ్ళీ మనమే పూజారి ఆత్మలము. నీవే పూజ్యునివి మరియు నీవే పూజారివి అని భగవంతుడిని అనరు, అలా లక్ష్మీ-నారాయణులను అంటారు. కావున వారు ఏ విధంగా పూజ్యులుగా మరియు పూజారులుగా అవుతారు అనేది బుద్ధిలోకి రావాలి.

తండ్రి అంటారు, కల్పక్రితము కూడా నేను ఈ విధంగానే జ్ఞానాన్ని ఇచ్చాను, కల్పకల్పము ఇలానే ఇస్తాను. నేను కల్పము యొక్క సంగమయుగంలోనే వస్తాను. నా పేరే పతిత-పావనుడు. ఎప్పుడైతే మొత్తం ప్రపంచమంతా పతితముగా అవుతుందో అప్పుడు నేను వస్తాను. చూడండి, ఇది వృక్షము, ఇందులో బ్రహ్మ పైన నిలబడి ఉన్నారు. మొదట ఆదిలో చూపిస్తారు, ఇప్పుడు అందరూ చివరిలో ఉన్నారు. ఏ విధంగా బ్రహ్మ చివరిలో ప్రత్యక్షమయ్యారో, అలా ఆ ధర్మ స్థాపకులు కూడా చివరిలో వస్తారు. ఉదాహరణకు క్రైస్టు ఉన్నారు, అతను మళ్ళీ అంతిమంలో వస్తారు. కానీ మనము చివరిలో అనగా ఆ కొమ్మ యొక్క చివరిలో అతని చిత్రాన్ని చూపించలేము, కానీ అర్థం చేయించవచ్చు. ఏ విధంగా ఈ దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేసే ప్రజాపిత బ్రహ్మ ఉన్నారు, వారు ఇప్పుడు వృక్షం చివరిలో నిలబడి ఉన్నారు, క్రైస్టు కూడా క్రిస్టియన్ ధర్మానికి ప్రజాపితయే కదా. ఏ విధంగా వీరు ప్రజాపిత బ్రహ్మనో, అలాగే వారు ప్రజాపిత క్రైస్టు, ప్రజాపిత బుద్ధుడు... వీరంతా ధర్మ స్థాపన చేసేవారు. సన్యాసుల యొక్క శంకరాచార్యుడిని కూడా తండ్రి అని అంటారు. వారు గురువు అని అంటారు. శంకరాచార్యులు మా గురువు అని అంటారు కావున కొమ్మలో ఆదిలో ఎవరెవరైతే నిలబడి ఉన్నారో, వారు మళ్ళీ జన్మలు తీసుకుంటూ, తీసుకుంటూ అంతిమంలో వస్తారు. ఇప్పుడు అందరూ తమోప్రధాన స్థితిలో ఉన్నారు. వారు కూడా వచ్చి అర్థం చేసుకుంటారు. చివరిలో సలామ్ చేసేందుకు తప్పకుండా వస్తారు. వారికి కూడా - అనంతమైన తండ్రిని స్మృతి చేయండి అని చెప్తారు. అనంతమైన తండ్రి అందరికీ చెప్తున్నారు - దేహ సహితంగా దేహపు సర్వ సంబంధాలను వదలండి. ఈ జ్ఞానం అని ధర్మాలవారి కొరకు ఉంది. దైహిక ధర్మాలన్నింటినీ వదిలి స్వయాన్ని అశరీరిగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. ఎంతగా స్మృతి చేస్తారో, జ్ఞానాన్ని ధారణ చేస్తారో, అంతటి ఉన్నత పదవిని పొందుతారు. కల్పపూర్వం ఎవరు ఎంత జ్ఞానాన్ని తీసుకుని ఉంటారో, మళ్ళీ అంతే జ్ఞానాన్ని తప్పకుండా వచ్చి తీసుకుంటారు.

మేము విశ్వ రచయిత అయిన తండ్రికి పిల్లలము, తండ్రి మమ్మల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తారు, రాజయోగాన్ని నేర్పిస్తున్నారు అని పిల్లలైన మీకు ఎంత నషా ఉండాలి! ఇది ఎంత సహజమైన విషయము. కానీ

నడుస్తూ-నడుస్తూ చిన్న విషయంలో సంశయం వచ్చేస్తుంది, దీనినే మాయా తుఫాను లేక పరీక్ష అని అంటారు. గృహస్థ వ్యవహారంలో ఉండాలి అని తండ్రి చెప్తారు. అందరి చేత ఇళ్ళూ-వాకిళ్ళను వదిలింపజేస్తే అందరూ ఇక్కడ కూర్చుండిపోతారు. వ్యవహారంలో కూడా పాస్ అవ్వాలి. మళ్ళీ సమయానికి సేవలో నిమగ్నమైపోతారు. ఎవరైతే వ్యాపార-వ్యవహారాలను వదిలేసారో వారిని సేవలో పెడతారు. అప్పుడు కొందరు డిస్టర్బ్ అవుతారు. కొందరు, శ్రీమతంలోనే కళ్యాణముందని భావిస్తారు. శ్రీమతంపై తప్పకుండా నడవాల్సిందే. డైరెక్షన్ లభించిందంటే, ఇక మళ్ళీ దానిని పెడచెవిన పెట్టకూడదు. తండ్రి ప్రతి విషయంలోనూ కళ్యాణకారియే. మాయ చాలా చంచలమైనది. ఇలా ఉండడంకన్నా ఏదైనా వ్యాపారం మొదలైనవి చేసుకోవచ్చు కదా అని భావించేవారు ఎందరో ఉన్నారు, మరికొందరు వివాహం చేసుకోవాలని భావిస్తారు, బుద్ధి తిరుగుతూ ఉంటుంది, ఇక చదువును వదిలేస్తారు. కొందరైతే - మేము తప్పకుండా శ్రీమతంపై నడుస్తాము అని తండ్రికి గ్యారంటీ ఇస్తారు. అది అసురీ మతము, ఇది ఈశ్వరీయ మతము, అసురీ మతంపై నడవడం ద్వారా చాలా కఠినమైన శిక్షలను అనుభవిస్తారు. వారేమో - పాపాలు ఎక్కువగా చేయకుండా ఉండేందుకని గరుడ పురాణంలో భయపెట్టే భయంకరమైన విషయాలను వ్రాసేసారు. అయినా ఎవ్వరూ బాగుపడరు. ఈ విషయాలన్నింటినీ తండ్రి అర్థం చేయిస్తారు. మానవమాత్రులెవ్వరూ జ్ఞానసాగరులు కాలేరు. జ్ఞానసాగరుడు, నాలెడ్జ్ ఫుల్ అయిన తండ్రి అర్థం చేయిస్తున్నారు. ఎవరైతే అర్థం చేసుకుంటారో వారు తిరిగి అర్థం చేయిస్తారు. ఇది సరైన విషయమే, మేము మళ్ళీ వస్తాము అని అంటారు. కానీ ప్రదర్శనీ నుండి బయటకు వెళ్ళారంటే ఇక అంతే. ఎవరైనా ఇద్దరు, ముగ్గురు వెలువడినా మంచిదే. ప్రజలైతే ఎందరో తయారవుతూ ఉంటారు. వారసత్వాన్ని పొందేందుకు యోగ్యులుగా కష్టం మీద వెలువడుతారు. రాజు-రాణులకు ఒకరిద్దరు పిల్లలే ఉంటారు. వారిని రాజకులానికి చెందినవారు అని అంటారు. ప్రజలైతే ఎంతోమంది ఉంటారు. ప్రజలైతే వెంటనే తయారవుతారు, రాజులేమైనా అలా వెంటనే తయారవుతారా. 16,108 మంది త్రేతా అంతిమం కల్లా తయారవుతారు. ప్రజలైతే కోట్ల లెక్కలో ఉంటారు. ఇది అర్థం చేసుకునేందుకు చాలా విశాలబుద్ధి కావాలి. మనము పారలౌకిక తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. నన్ను స్మృతి చేయండి మరియు వారసత్వాన్ని స్మృతి చేయండి అని తండ్రి ఆజ్ఞను ఇచ్చారు. మన్మనాభవ మరియు మధ్యాజీభవ. స్వర్గము విష్ణుపురి, ఇది రావణపురి. శాంతిధామము, సుఖధామము మరియు దుఃఖధామము. ఈ విషయాలను తండ్రి అర్థం చేయిస్తారు. తండ్రిని స్మృతి చేయడం ద్వారా అంతమతిని బట్టి గతి ఏర్పడుతుంది. భక్తి మార్గములో ఒకవేళ ఎవరైనా శ్రీకృష్ణుడిని తలచుకున్నా కానీ శ్రీకృష్ణపురిలోకి వెళ్తారని కాదు, అలా కాదు. మహా అయితే శ్రీకృష్ణపురిలోకి వెళ్ళి ధ్యానంలో రాసలీల మొదలైనవి చేసి తిరిగి వచ్చేస్తారు. అది నవవిధ భక్తి (తీవ్రమైన భక్తి) యొక్క ప్రభావము. తద్వారా వారికి సాక్షాత్కారము జరుగుతుంది, మనోకామనలు పూర్తవుతాయి. ఇకపోతే సత్యయుగము సత్యయుగమే కదా. అక్కడకు వెళ్ళేందుకు తీవ్రమైన చదువు కావాలి, అంతేకానీ తీవ్రమైన భక్తి కాదు. చదువుకుంటూ ఉండండి, మురళిని తప్పకుండా చదవాలి. సెంటరుకు తప్పకుండా వెళ్ళాలి లేదంటే మురళి తీసుకువెళ్ళి ఇంట్లో తప్పకుండా చదువుకోండి. కొందరికి సెంటర్ కు వెళ్ళండి అని చెప్పడం జరుగుతుంది, ప్రతి ఒక్కరికీ వేరు-వేరుగా ఉంటుంది. అందరి కొరకు ఒకటే విషయం ఉండదు. బాబా దృష్టి ఇచ్చి తినండి అని చెప్తారు కదా అని భావించడం కాదు, బాబా ఏమంటారంటే, తప్పనిసరి పరిస్థితుల్లో ఇంకేమీ చేయలేకపోతే దృష్టి ఇచ్చి తినండి. బాబా అందరి కొరకు అదే విధంగా చెప్తారని కాదు. ఉదాహరణకు బాబా కొందరికి సినిమాకు వెళ్ళాల్సి వస్తే వెళ్ళండి అని చెప్తారు, కానీ ఇది అందరి కొరకు కాదు, ఎవరితోనైనా వెళ్ళాల్సి వస్తే వారికి కూడా జ్ఞానాన్ని ఇవ్వాలి. అది హద్దు నాటకము, ఇది అనంతమైన నాటకము అని చెప్పాలి. కావున సేవ చేయాలి. అంతేకానీ కేవలం ఆ సినిమాను చూడడానికి వెళ్ళడం కాదు. స్మశానానికి కూడా వెళ్ళి సేవ చేయాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి చెప్పే ప్రతి విషయములోనూ కళ్యాణము ఉంది అని అర్థం చేసుకుని నిశ్చయబుద్ధి కలవారిగా అయి నడుచుకోవాలి. ఎప్పుడూ సంశయములోకి రాకూడదు. శ్రీమతాన్ని యథార్థ రీతిగా అర్థం చేసుకోవాలి.

2. ఆత్మాభిమానిగా ఉండే అభ్యాసము చేయాలి. డ్రామాలో ప్రతి పాత్రధారికి అనాది పాత్ర ఉంది, అందుకే సాక్షీగా అయి చూసే అభ్యాసము చేయాలి.

వరదానము:- సదా రక్షణ అనే రేఖ లోపల ఉంటూ పరమాత్ముని ఛత్రఛాయను అనుభవం చేసే మాయాజీత్ భవ

''బాబా మరియు మీరు'' ఇదే రక్షణ అనే రేఖ, ఈ రేఖయే పరమాత్ముని ఛత్రఛాయ. ఎవరైతే ఈ ఛత్రఛాయ అనే రేఖ లోపల ఉంటారో, వారి వద్దకు మాయ వచ్చేందుకు కూడా సాహసం చేయలేదు. అప్పుడిక శ్రమ అంటే ఏమిటి, ఆటంకం అంటే ఏమిటి, విఘ్నం అంటే ఏమిటి - అన్నది తెలియకుండా ఈ పదాల నుండి అవిద్యగా అవుతారు. సదా సురక్షితముగా ఉంటారు, తండ్రి హృదయములో ఇమిడి ఉంటారు - ఇదే తీవ్రగతితో ముందుకు వెళ్ళేందుకు మరియు మాయాజీతులుగా అయ్యేందుకు అన్నింటికన్నా సహజ పురుషార్థము.

స్లోగన్:- దివ్య గుణాల రూపీ సర్వ అలంకారాలతో అలంకరించబడి ఉన్నట్లయితే అహంకారము రాజాలదు.